

నా తెలుగు ప్రజలు ఒకరి కాళ్ళ దగ్గర బానిసత్వం చేయకూడదు.
అవసరమైతే ఎదురించడానికి కూడా వెనుకాడకూడదు.
- అల్లూరి సీతారామరాజు

# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.

సంపుటి : 01 | సంచిక : 05 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 09-08-2020 ) | పేజీలు : 6

janaswaramNEWS  9642067900


## జనసేన పార్టీలో చేరిన తిమ్మాపురం గ్రామ యువకులు & ఫోటో గ్రాఫర్లు : ఎమ్మిగనూరు నియోజకవర్గం



ఎమ్మిగనూరు ( జనస్వరం) : జనసేనపార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంఛార్జి రేఖగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు పార్టీ కార్యాలయంలో తిమ్మాపురం గ్రామానికి చెందిన 20 మంది యువకులు ఎమ్మిగనూరు పట్టణ ఫోటోగ్రాఫర్లు 5 గురు జనసేన పార్టీ లో చేరారు. అనంతరం ఎమ్మిగనూరు సోషల్ మీడియా కమిటీ ప్రతినిధిగా జి.ఉపేంద్ర, ప్రసాద్, గోనెగండ్ల సోషల్ మీడియా ప్రతినిధిగా పవన్ కుమార్ లను ఎన్నుకున్నారు. పార్టీ ఇంఛార్జి రేఖగౌడ్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ పటిష్టం చేయుటకు ప్రతి జనసేన కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. కోవిడ్ సమస్యలు తగ్గుముఖం పట్టగానే సమస్యలున్న ప్రతి చోట పర్యటిస్తానని అన్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధన కోసం పనిచేసే ( వివరాలు 3లో )

## మరుగుదొడ్లో నివాసం ఉంటున్న వృద్ధురాలికి ఇంటిని నిర్మిస్తున్న జనసేన నాయకులు : పాతంశెట్టి సూర్య చంద్ర



జగ్గంపేట ( జనస్వరం ) : తూర్పు గోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గంలోని రామయ్య పాలెం గ్రామంలో జనసేన పార్టీ కార్యకర్తలు "జనసేన వన సంరక్షణ" కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి మొక్కలు పంచే కార్యక్రమంలో కిర్రి చిలకమ్మ అనే వృద్ధురాలు ఒక మరుగుదొడ్లో నివాసం ఉండటం గమనించారు. ఆ వృద్ధురాలిని వివరాలు ఆరా తీయగా రెండు సంవత్సరాల క్రితం తన ఇల్లు కాలి బూడిద అయ్యిందని, ఇల్లు కట్టుకునే స్థోమత లేక ఇలా మరుగుదొడ్లో నివాసం ఉంటున్నాని చెప్పింది. అయితే జనసేన నాయకులు జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 2 న నాటికి ఒక ఇల్లు నిర్మిస్తామని ఆ వృద్ధురాలికి హామీ ఇచ్చారు. ఈ వర్షాకాలంలో వర్షపు నీటికి మొత్తం సామాను అంతా తడిచిపోతోందని, ఈ కరోనా విపత్కర సమయంలో పనులు దొరకక చాల అవస్థతలు పడుతున్నాని ఆవేదన చెందింది. (వివరాలు 4లో)

# అమరావతి రైతులకు అండగా జనసేన పార్టీ



వివరాలు 5 లో

- » అమరావతి రైతుల కోసం టీడీపీ ఎమ్మెల్యేలు, కృష్ణా, గుంటూరు వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి.
- » వైసీపీ తమ వ్యక్తిగత... పాత కక్ష్యలతోనే రాజధాని మార్పు చేపట్టింది.
- » టీడీపీ, వైసీపీ రైతులతో ఆశలు రేకెత్తించి వారి జీవితాలు ఛిద్రం చేశాయి.
- » అప్పటికి, ఇప్పటికీ రైతులకు అండగా ఉండేది జనసేన పార్టీ మాత్రమే.

న్యూస్ ( జనస్వరం ) : రాజధాని నిర్మాణం కోసం వేల ఎకరాలను ప్రభుత్వానికి ఇచ్చి నడిరోడ్డుపైకి వచ్చేసిన రైతులకు అండగా నిలబడాలనే దృఢ సంకల్పం ఉంటే తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, కృష్ణా.. గుంటూరు జిల్లాలకు చెందిన వైసీపీ ఎమ్మెల్యేలు అందరూ రాజీనామాలు చేసి పోరాటం చేయాలని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు డిమాండ్ చేశారు. తమ ప్రాంతం నుంచి రాజధాని తరలిపోతున్నందున వైసీపీ ఎమ్మెల్యేలు కూడా రాజీనామాలు చేసి అమరావతిని నిలుపుకొనేందుకు పోరాడాలన్నారు. అధికార, ప్రతిపక్షాలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, భూములు ఇచ్చిన రైతులపై బాధ్యత ఉన్నా ప్రత్యక్ష పోరాటం మొదలుపెట్టాలని సూచించారు. జనసేన పార్టీకి శాసన ప్రక్రియలో ఏ కొద్దిపాటి భాగస్వామ్యం ఉన్నా మొదటగా రాజీనామాలు చేసేదన్నారు. అమరావతిలో రాజధాని కోసం భూసమీకరణ ప్రక్రియ మొదలైనప్పటి నుంచి ఇప్పుడు రాజధాని పరిరక్షణ వరకూ ప్రతి దశలోనూ రైతు పక్షపాతంతో గొంతు వినిపించిందీ... ఒకే మాటపై నిలిచిందీ జనసేన మాత్రమే అని చెప్పారు.

## భవనపాడు గ్రామంలో టెక్కలి జనసేన ఇంఛార్జ్ కణితి కిరణ్ పర్యటన

టెక్కలి ( జనస్వరం ) : మత్స్యకార గ్రామమైన భవనపాడులో టెక్కలి జనసేన పార్టీ ఇంఛార్జి కణితి కిరణ్ గారు పర్యటించారు. మొన్నటి జూన్ నెలలో షార్జా లో మరణించిన తామడ అప్పారావు కుటుంబాన్ని పరామర్శించారు. ఇంకా అతని మృతదేహం స్వస్థలానికి చేరకపోవడం స్థానిక జనసేన నాయకులు అతని దృష్టికి తీసుకువచ్చారు. కిరణ్ గారు స్పందిస్తూ ఈ విషయాన్ని కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్తానని చెప్పి భరోసా ఇవ్వడం జరిగింది. అదే ఘటనలో గత 45 రోజులుగా షార్జా లో కోమాలో ఉన్న కారాడ మోహనరావు కుటుంబ సభ్యులను కలసి పరామర్శించారు. ఇప్పటికీ తన కొడుకు ఆరోగ్య సమాచారం తమకు తెలియడం లేదని ( వివరాలు 3 లో )

## అనకాపల్లిలో మాస్కులు పంపిణీ చేసిన జనసేన నాయకుడు పరచూరి భాస్కరరావు

అనకాపల్లి ( జనస్వరం ) : ఇపుడు ప్రపంచం మొత్తం మానవాళి కరోనా మహమ్మారితో అనారోగ్య బారిన పడింది. ఈ కరోనా వైరస్ కు వ్యాక్సిన్ ఇంతవరకూ కనగొనలేదు. కావున మన జాగ్రత్తలో మనం ఉండాలి. ఆ కరోనా మహమ్మారి మన దరికి చేరకూడదు అంటే మాస్కులు మాత్రమే మనకు ఆయుధం. ఆ కరోనా లాక్ డౌన్ కాలంలో జనసైనికులు చేసిన జనసేవ కార్యక్రమాలు అభినందించదగినవి. వివరాల్లోకి వెళ్తే అనకాపల్లిలో కోట్నీ వీధిలో ఉన్న




మారిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ జాతరకు వచ్చే భక్తులకు జనసేన నాయకుడు (వివరాలు 4లో )

## మంత్రి శంకర్ నారాయణ పై ధ్వజమెత్తిన కదిరి జనసేన ఇంఛార్జ్ భైరవ్ ప్రసాద్



కదిరి ( జనస్వరం) : రోడ్ల భవనాల శాఖ మంత్రి శంకర్ నారాయణ గారు మాట్లాడుతూ జనసేన పార్టీని అలాగే జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని విమర్శించడాన్ని కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ గారు తీవ్రంగా తప్పు పట్టారు. మంత్రిగా మీరు గత 15 నెలల కాలం నుంచి అనంతపురం జిల్లాకు గాని అలాగే మీ సొంత నియోజకవర్గం పెనుగొండకు గాని ఎంత అభివృద్ధి చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని, అలాగే మీకు పవన్ కళ్యాణ్ గారిని విమర్శించే అంత స్థాయి నీకు లేదని చెప్పి తెలియజేశారు. ( వివరాలు 6 లో )

## మానవతా హృదయంతో అధికారులకు కోవిడ్ కిట్లను అందజేసిన జగ్గయ్యపేట జనసైనికులు



జగ్గయ్యపేట ( జనస్వరం ) : జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండల తహాశీల్దార్ మరియు తదితర అధికారులకి కోవిడ్ 19 నుంచి రక్షణ కొరకు జనసేన పార్టీ బాడిశ మురళీకృష్ణ ఆధ్వర్యంలో జనసైనికులు గోపి, నరేష్, కార్తీక్, అజయ్, హనుమంతు కోవిడ్ కిట్లని అందజేయడం జరిగింది. ఈ కిట్ లో ఫేస్ షీల్డ్, శానిటైజర్, హ్యాండ్ గ్లౌజ్, N95 మాస్కులు అందజేయడం జరిగింది.

## వెలుగోడులో హత్యాయత్నం గిరిజన మహిళను పరామర్శించిన జనసేన ఎమ్మిగనూరు ఇంచార్జ్ రేఖ

ఎమ్మిగనూరు ( జనస్వరం) : వెలుగోడులో హత్యాయత్నం గిరిజన మహిళను పరామర్శించిన జనసేన ఎమ్మిగనూరు ఇంచార్జ్ రేఖ గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలపై రోజు రోజూకి మానభంగ కేసులు ఎక్కువ అవుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన దిశ చట్టం దశ లేకుండా మూలన పడి ఉందని అన్నారు. రాష్ట్రంలో మహిళల మీద అఘాయిత్యం చేస్తున్న వారిని ( వివరాలు 3 లో )


## సంపాదకీయం

గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్ర ప్రజలు రాజధాని వ్యవహారంపై పాలకుల చేతిలో మోసపోతూనే ఉన్నారు. ఇప్పటికీ మోసపోతూ, ముందు ముందూ కూడా మోసపోవాల్సిన పరిస్థితి. ఆంధ్ర ప్రజలు తమకు స్వంతంగా శాశ్వతంగా ఒక రాజధాని అని ఒకటంటూ చెప్పుకోవడానికి లేక ఇబ్బంది పడుతున్నారు. ఒకసారి గతానికి వెళ్తే మా తాత మా రాజధాని మద్రాస్ చెన్నై అని చెప్పాడు, మా నాన్న ఒకప్పుడు కర్నూలు మన రాజధాని అని చెప్పాడు. నేను నా రాజధాని హైద్రాబాదు అని కొంత కాలంగా చెప్పుకున్నా. మళ్ళీ నేనే మా రాజధాని అమరావతి అని చెప్పుకోవాల్సి వచ్చింది. ఇపుడు కొందరు వచ్చి మన రాజధాని విశాఖపట్నం, కర్నూలు అంటున్నారు. రేపు నా పిల్లలకి ఇంకో రాజధాని అంటూ ఫలానా పేరు చెప్పాలి. 100 సంవత్సరాల కాలంలో ఇన్ని రాజధానులు మావి అని చెప్పుకోవాల్సిన దుస్థితి మనది. ఇలా ఆంధ్ర రాష్ట్రానికి ఎక్కడ పడితే అక్కడ రాజధాని మార్చుకుంటూ పోతే అసలు అభివృద్ధి ఎక్కడ ఉంటుంది. ఆంధ్ర ప్రదేశ్ ఎప్పుడు అభివృద్ధి చెందుతుంది. ఈ రాజధాని వ్యవహారంలో పాలకుల తప్పులు కొన్ని అయితే, అలాంటి పాలకులను ఎన్నుకున్న పౌరులుగా మనది కూడా తప్పే.

ఒకసారి ఇపుడు ఉన్న అమరావతి రాజధాని సగటు పౌరుడిగా నేను అంగీకరిస్తాను. అందుకు గల కారణాలు లేకపోలేదు. అమరావతి ముంపుకు సంబంధించిన ప్రాంతం అయితే కాదు, పైగా తీరానికి 80 కిలోమీటర్ల దూరంలో ఉండడమే కాకుండా, శత్రు దేశాలతో యుద్ధాలు వచ్చినపుడు అమరావతిని నాశనం చేసే దిశగా ఆలోచించే యోచన ఉండదు. అమరావతి, గుంటూరు మరియు విజయవాడల మధ్య ఉండడంతో అటు కోస్తాంధ్ర 6 జిల్లాలు, ఇటు రాయలసీమాంధ్ర 6 జిల్లాల మధ్య ఉంటుంది. కాబట్టి ఇరువురి ప్రజలకు సమానార్ధ సౌకర్యంగా ఉంటుంది. రాజకీయంగా చూసుకున్నా కూడా 84 మంది ప్రజాప్రతినిధులు ఒకవైపు, 74 మంది ప్రజాప్రతినిధులు ఒక వైపు ఉంటారు. ఎంపీలు కూడా అటువైపు 12, ఇటువైపుగా 12 మంది సమానంగా ఉంటారు. జనాభా పరంగా చూసుకుంటే 2.35 కోట్ల జనాభా ఒకవైపు, 2.15 కోట్ల జనాభా ఒకవైపు ఇలా అన్నీ వైపులా ఆమోదయోగ్యంగా సరిసమానంగా ఉంటుంది. అమరావతి కృష్ణా నది ఉండడంతో నీటి కొరత పెద్దగా ఉండదు. అమరావతిలో ప్రస్తుతం జనాభా ఒక లక్షగా ఉంది. భవిష్యత్తులో పెరిగినా 10 లక్షలకు మించకపోవచ్చు. సమగ్రమైన ప్రణాళిక ఉంది కాబట్టి కాలుష్యం కూడా పెరిగే అవకాశం ఉండదు.

ఇపుడు విశాఖపట్నం జిల్లాను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ మ్యాపులో ఒక వైపున ఒక మూలాన ఉంటుంది. ఇక్కడ భారత రక్షణ రంగం, భారత వాయు సేన, భారతీయ మరిన్ని కేంద్రాలు ఉన్నాయి. పైగా తీరానికి ఆనుకొని ఉంటుంది. భవిష్యత్తులో శత్రుదేశాలతో యుద్ధం వచ్చినపుడు విశాఖపట్నంను దాడి చేయడానికి శత్రు దేశాలకు ఆస్కారం ఉంది. తీరం వెంబడి ఉండడంతో తరచూ తుఫానులు, సునామీలు రావడం చూశాం. గతంలో వచ్చిన హూద్ హూద్ తుఫాన్ విశాఖపట్నాన్ని ఎంత అతులాకుతులం చేసిందో చూశాం. విశాఖకు 10 జిల్లాలు ఒకవైపు, 2 జిల్లాలు ఒకవైపుగా ఉంటాయి. 1000కిలో మీటర్లు దాదాపుగా అటువైపుగా, 200కిలోమీటర్లు

## రాజధాని వ్యవహారంపై సామాన్యుడి ఆవేదన...




ఇటువైపుగా ఉంటుంది. జనాభా పరంగా చూసుకున్న దాదాపుగా 3.5 కోట్ల జనాభా ఒకవైపు, 1.50 కోట్ల జనాభా ఒకవైపుగా ఉంటుంది. పైగా విశాఖపట్నం నీటి కొరతను చూస్తూనే ఉన్నాం. రాజకీయంగా చూసుకుంటే 141 మంది ఎమ్మెల్యేలు ఒకవైపు, 19 ఎమ్మెల్యేలు ఒకవైపు ఉంటారు. ఇప్పటికే విశాఖపట్నంలో దాదాపుగా 50 లక్షల జనాభా పైగా ఉండడంతో, రానున్న రోజుల్లో అది కాస్తా పెరిగి కాలుష్యాన్ని తీవ్రత పెంచేలా దెబ్బ తీయొచ్చు. ఇలా ఏ విధంగా చూసుకున్నా సగటు మానవుడికి విశాఖరాజధానిగా అంగీకరించకపోవచ్చు.

ఇక రాయలసీమ విషయానికి వస్తే సీమ ప్రజల ఆలోచన విధానాన్ని ఆసరాగా చేసుకొని పాలకులు తమ ఇష్టం వచ్చినట్టు నడిపిస్తున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా వెనుకబడినందుకు పాలకులను విమర్శించాలో, ప్రజల ఆలోచనధోరణి మారలేదో తెలియట్లేదు. ఒకసారి గతాన్ని చూసుకున్నట్లయితే పెద్ద మనుషుల ఒప్పందం ( శ్రీ భాగ్ ఒడంబడిక ) ద్వారా కూడా సీమ ప్రజలకు అన్యాయం జరిగింది. ఇప్పుడు కూడా మోసం జరుగుతూనే ఉంది. ఇప్పటి ప్రభుత్వం జ్యుడీషియల్ క్యాపిటల్ చేసినంత మాత్రానా తమ జీవితాలు బాగుపడుతాయని అనుకున్న ప్రజల ఆలోచనా ధోరణి అవివేకం. సీమకు ఒక హైకోర్టు వచ్చినంత మాత్రానా లక్షల్లో ఉద్యోగ కల్పన జరగదని గ్రహించాలి. సీమ ప్రజలు మా సీమలోనే క్యాపిటల్ రాజధానిని ఎందుకు ఏర్పాటు చేయట్లేదో ఆలోచించారా? కనీసం నాయకులు అయినా ఆ దిశగా పోరాడుతున్న పాపాన పోలేదు. అనంతపురం జిల్లాలోని ఒక వ్యక్తి పొరుగున ఉన్న కర్ణాటక రాజధానికి వెళ్లడానికి ఒక సినిమా చూసినంత సమయంలో వెళ్తాడు. అదే ఇపుడు పెట్టబోయే రాజధానికి వెళ్లాలంటే కనీసం 2 రోజుల సమయం పడుతుంది. శ్రీకాకుళంలో జిల్లాలో ఉన్న ఒక వ్యక్తి న్యాయపరమైన పనుల కోసం కర్నూలుకి వెళ్లాలంటే దాదాపుగా 2 రోజుల సమయం పడుతుంది. అదే పక్కనే ఉన్న ఒరిస్సా రాజధానికి కేవలం 3 గంటల్లో వెళ్తాడు. అలాంటపుడు ఒక సామాన్య మానవునికి రాజధాని ఎలా ఉపయోగపడుతుందో కాస్తా వివరంగా చెప్పాల్సిన అవసరం ఉంది.

ఒక సగటు మానవుడిగా నేను కోరుకునేది అన్నీ విధాలా అనుకూలంగా ఉన్న, ఇప్పటికే ప్రజా ధనాన్ని ఖర్చు చేసిన అమరావతిని రాజధానిగా ఉంచడం ఉత్తమం. పరిపాలనా ఒక చోట ఉంచి, అభివృద్ధి వికేంద్రీకరణ చేయాలి. వెనుకబాటుతనంతో అనారోగ్యబారిన పడుతున్న ఉత్తరాంధ్రాకు ఉపాధి కల్పన పెంచి మరింత అభివృద్ధి చేయాలి. వలసలతో సతమతమవుతున్న రాయలసీమకు పరిశ్రమలు కల్పించి ఉద్యోగ కల్పన పెంచాలి. ఇలా అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి.

దక్షిణాఫ్రికాలో ఉన్న నమూనాను చూసి ఇక్కడ మూడు రాజధానులు పెట్టడం సరికాదు. అక్కడే మూడు రాజధానుల వల్ల చాలా కష్టతరంగా ఉందని అక్కడి ప్రభుత్వాలు వెల్లడించడం కూడా చూశాం. అభివృద్ధి కోసమే మూడు రాజధానులు పెట్టామని చెప్పే నాయకులు జిల్లాకో రాజధాని పెట్టి ఇంకా బాగా అభివృద్ధి చేయచ్చు కదా. అమరావతి రాజధానిగా గతంలో ప్రతిపక్షం అంగీకరించి ఇప్పుడు మార్చడం ఎంత తప్పు చేసిందో, ఇపుడున్న ప్రతిపక్షం కూడా ఆ రాజధానికి చట్టమైన గెజిటెడ్ తీసుకురాకపోవడం, తాత్కాలిక భవనాలతో సరిపెట్టుకోవడం కూడా అంతే తప్పు చేసింది.

## పవన్ కళ్యాణ్ గారు ఇంటర్వ్యూలో చెప్పిన నందిగ్రామ్ ఘటన గురించి పూర్తి సమాచారం తెలుసుకోండి.

పవన్ కళ్యాణ్ గారు కొన్ని రోజుల వెనుక ఒక ఇంటర్వ్యూలో ఆంధ్రప్రదేశ్ రాజధానిని తరలిస్తే అమరావతి రాజధాని కోసం ప్రభుత్వానికి ఇచ్చిన భూముల రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తూ, ఆ అమరావతి ప్రాంతం కూడా ఒక నందిగ్రామ్ ఘటనలాగా కాకూడదని కోరారు. కానీ కొన్ని పార్టీ నాయకులు ఆ మాటను వక్రీకరించి ప్రజల్లోకి మరో విధంగా అర్థమయ్యేలా పలుకులు పలికారు. అసలు నందిగ్రామ్ ఘటన ఎందుకు జరిగింది? ఎలా జరిగింది? నందిగ్రామ్ ఘటనకు, అమరావతి ఘటనకు గల సంబంధం ఏమైనా ఉందా? ఒకసారి తెలుసుకుందాం.

అది 2007 వ సంవత్సరం. అప్పుడు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కమ్యూనిస్ట్ ప్రభుత్వంగా బుద్ధదేబ్ భట్టాచార్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పరచాలన్న నెపంతో కొన్ని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకురావాలనుకున్నాడు. అందుకు రతన్ టాటాకు చెందిన నానో పరిశ్రమను సింగూరులో ప్రారంభించడానికి అనుమతి ఇచ్చాడు. కానీ అక్కడి భూసేకరణకు రైతుల నుంచి వ్యతిరేఖత వచ్చింది. ఆ రైతులు చేస్తున్న "సేవ్ ఫామ్ల్యాండ్" ఉద్యమానికి పర్యావరణవేత్తల సహాకారం, ప్రతిపక్ష నాయకురాలు మమతాబెనర్జీ తోడవ్వడంతో ఆ ఉద్యమం మరింత ఉధృతిగా సాగింది. చేసేది ఏమి లేక టాటా కంపెనీ వారు నిరుత్సాహపడి ఆ ప్రాజెక్ట్ నుండి వైదొలుగుతున్నట్లు ప్రకటించి, మోడి ఆహ్వానం మేరకు గుజరాత్ రాష్ట్రంలో నానో పరిశ్రమ స్థాపించబడింది. ఈ భూ వివాదమై న్యాయ వ్యవస్థలు కలుగజేసుకుంటూ ప్రైవేటు ఆధీనంలో ఉన్న భూమిని ప్రభుత్వ ప్రయోజనాల కోసం స్వాధీనం చేసుకోవటానికి ఈ చట్టం నిబంధనలను కలిగి ఉంది, కాని ప్రైవేట్ వ్యాపారాలను అభివృద్ధి చేయటానికి కాదు అంటూ తీర్పునిచ్చాయి. టాటా మోటార్స్ కోసం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం 997 ఎకరాల వ్యవసాయ భూమిని స్వాధీనం చేసుకోవడాన్ని 2016 లో సుప్రీంకోర్టు రద్దు చేసింది మరియు 9,117 మంది భూస్వాములకు తిరిగి ఇవ్వమని ఆదేశించింది.

ఇండోనేషియాకు చెందిన సలీం గ్రూప్ చేత నందిగ్రామ్ సెజ్‌లో రసాయన కేంద్రంగా ఏర్పాటు చేయాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించడంతో సెజ్ వివాదం ప్రారంభమైంది. పశ్చిమ బెంగాల్ లోని తూర్పు మిడార్ లోని నందిగ్రామ్ లో సలీం గ్రూప్స్ పరిశ్రమ వారికి సెజ్ లో 10వేల ఎకరాల భూములు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. కానీ, ఇక్కడ కూడా స్థానికులు తమ భూమిని ఇవ్వమని ఖరాఖండిగా చెప్పారు. అప్పటికే భూములు సేకరించడంలో విఫలం అయిన ప్రభుత్వం ఈసారి ఎలాగైనా భూసమీకరణ చేయాలని మొండి పట్టుదల పట్టింది. రైతులంతా ఐక్యమత్యంగా 'భూమి రక్షా కమిటీ' గా ఉండి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా పోరాటాలు సాగించారు. 2007 జనవరి నుంచి మార్చి వరకూ నందిగ్రామ్ 'భూమి రక్షా కమిటీ' ఆధీనంలోనే ఉంది. ప్రభుత్వ అధికారులు, పోలీసులు ఆ నందిగ్రామ్ లోకి రావాలన్నా భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. మార్చి మధ్యలో ఆ నందిగ్రామ్ ను ప్రభుత్వ అధీనంలోకి తీసుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ పోలీసు బలగాలను రంగంలోకి దింపింది. ఈ క్రమంలో పోలీసులకు, ప్రజలకు మధ్య ప్రతిఘటనలు జరిగాయి. ఈ పోలీసుల కాల్పుల ఘటనలో 14 మంది ప్రజలు దుర్మరణం చెందారు. సుమారుగా 100 మంది అదృశ్యమయ్యారు. ఈ సమస్య ఇంతటితో ఆగలేదు. కొన్ని నెలల పాటు ఆ నేల రక్తపాతంతో నిండిపోతూనే ఉంది. అదృశ్యమైన కొందరు కొన్ని నెలల తరువాత తిరిగి రావడంతో మళ్ళీ హింసకాండ పెరిగింది. స్థానిక రాజకీయ నాయకుల అండతో మరింత మరణకాండ సంభవించింది. ఈ పరిస్థితి రైతులు భూమిని కాపాడుకునే క్రమంలో ఒక ఉద్యమంగా సాగించి చివరకు ఒక యుద్ధ క్షేత్రంగా నిలిచింది. సుమారుగా 3500 మంది గాయాలపాలయ్యారు. మృతుల సంఖ్య 14 అని అధికారిక లెక్కలు చెబుతున్నప్పటికి, సుమారుగా 50 మంది చనిపోయి ఉంటారని అనధికార లెక్కలు చెప్తున్నాయి. ఈ ఘటన ప్రధానంగా ప్రజలకు, అధికార పార్టీ కార్యకర్తల మధ్య సంభవించి తారా స్థాయికి చేరి హింస విపరీతంగా పెరిగింది. కొన్ని నెలలపాటు ఆ నేల రక్తసిత్తం అయింది. నందిగ్రామ్ ఘటన ఒక చేదు జ్ఞాపకంగా మిలిపోయింది. చివరకు ప్రభుత్వం దిగివచ్చి పరిశ్రమను మరొక చోటకు తరలించడానికి అంగీకరించింది.

ఇప్పటికైనా ప్రభుత్వాలు మేలుకొని అమరావతి రైతులకు తగిన న్యాయం చేయాలని ఆశిద్దాం. మన అమరావతి మరో నందిగ్రామ్ అవకుండా ఉండేలా ఆశిద్దాం. అమరావతి రైతులకు మరో ఉగ్రరూప ఆలోచన రాకమునుపే వారికి తగిన న్యాయం ప్రభుత్వం చేయాలని ఆశిద్దాం.

\- నరేష్ సాకే

### జనసేన పార్టీలో చేరిన తిమ్మాపురం గ్రామ యువకులు & ఫోటో గ్రాఫర్లు

( మొదటి పేజీ తరువాయి )

సైనికులు అడుగడుగునా ఉన్నారని అందరు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. అభిమానులమని చెప్పుకొని పార్టీ ప్రతిష్టను దెబ్బతీయలని పార్టీకి సంబంధం లేకుండా వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తే అటువంటి వారికి క్రమశిక్షణ పరంగా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యక్తిగత స్వలాభల కోసం పనిచేసే వారికి పార్టీలో స్థానం ఉండదని పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తని గుర్తించి పార్టీ కమిటీల్లో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం, మండల ఇంఛార్జి కమిటీలను 10 రోజుల్లో పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నియోజకవర్గ మీడియా ఇంఛార్జి బాషా, నాయకులు గాజుల వెంకటేష్, రాహుల్ సాగర్, బజారి, షబ్బీర్, వీరమహిళ, కృష్ణవేణి, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ నాయకులు రవిప్రకాష్, తిమ్మాపురం యువకులు అంపన్న, నాగరాజు, వెంకటేష్, నాగేష్, రంగన్న, రాజు, శ్రీరాములు, చిన్నబాలు తదితరులు పాల్గొన్నారు.

### వెలుగోడులో హత్యాయత్నం గిరిజన మహిళను పరామర్శించిన జనసేన ఎమ్మిగనూరు ఇంచార్జ్ రేఖ

( మొదటి పేజీ )

సరిగ్గా శిక్షించడం లేదని అన్నారు. రాష్ట్ర హోం మంత్రి ఒక మహిళగా ఉన్న రాష్ట్రంలో స్త్రీల మీద ఇంత అఘాయిత్యాలు జరుగుతున్నా పట్టించుకోకపోవడం దారుణం అని అన్నారు. వెలుగోడులో జరిగిన సంఘటన నిందితులను వెంటనే అరెస్టు చేసి, అత్యాచారానికి పాల్పడిన మహిళకు న్యాయం చెయ్యాలని, రేప్ కేస్ ను తారుమారు చేసి మాయ చేస్తున్న ఎస్సై పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. అత్యాచారానికి గురైన బాధితులను పరామర్శించి, వారికి న్యాయం జరిగే వరకూ జనసేన పార్టీ తరుపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ బుడ్డ శ్రీకాంత్ రెడ్డి గారు మరియు శ్రీశైలం నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీరాములు గారు శాలు భాషా, సిల్వరి వెంకటేష్, పురుషోత్తం గౌడ, వీరమహిళా రేష్మ మరియు బీజేపీ ST మొర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామచంద్ర నాయక్, OBC మొర్చ జిల్లా జెనరల్ సెక్రటరీ GV రమణ గౌడ్, వీరమహిళా రేష్మ తదితరులు పాల్గొన్నారు.

### అయోధ్యలో రామ మందిరము శంకుస్థాపన సందర్భంగా ఎచ్చెర్ల జనసైనికులు ప్రత్యేక పూజలు

ఎచ్చర్ల ( జనస్వరం ) : ఈరోజు అయోధ్యలో రామ మందిరము శంకుస్థాపన సందర్భంగా ఎచ్చెర్ల నియోజకవర్గం జనసేన పార్టీ ముఖ్య కార్యకర్తలు రణస్థలం జంక్షన్ నుంచి రిలే కాలినడకన ద్వారా రామ తీర్థాలు శ్రీరామ్ గుడి వరకు చేరుకొని ని ప్రత్యేక పూజలు జరిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మాట్లాడుతూ హిందువులందరి కల ఈరోజు నెరవేరుతున్న సందర్భంగా జనసేన పార్టీ తరఫున మేము ఈ కార్యక్రమం చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

### బిటెక్ రవి కు కౌంటర్ ఇచ్చిన జనసేన వీర మహిళ పసుపులేటి పద్మ

పులివెందుల ( జనస్వరం) : పులివెందుల టిడిపి MLC అయిన బిటెక్ రవి గారు మాట్లాడిన వ్యాఖ్యలకు , జనసేన రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ, జనసేన వీరమహిళ పసుపులేటి పద్మ గారు కౌంటర్ ఇచ్చారు. రాజధాని రైతులకి చెయ్యాల్సిన మోసం చేసి ఇప్పుడు మళ్ళీ కపట ప్రేమలు మొదలెట్టారు తెలుగుదేశం పార్టీ నాయకులు. మీ నాయకుడు చంద్రబాబునాయుడు నీతో MLC పదవికి రాజీనామ చేయించి రాజకీయ క్రీడా మొదలుపెట్టారు అది తెలుసుకోలి. జనసేన అద్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు వేసిన ప్రశ్న రాజధాని ప్రాంతం లో ఉన్న వైసిపి ఎమ్మెల్యేలు, టిడిపి శాసన సభ్యులు అందరూ రాజీనామా చేసి రాజధాని అమరావతి రైతుల కోసం పోరాడమని చెప్పారు. నువ్వు చెప్పేది రాపాకతో పవన్ కళ్యాణ్ రాజీనామా చేయించండి ముందు అని అంటున్నావు ? నీకు ఏమాత్రం జ్ఞానం లేని నువ్వు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదం. గతంలో రాజధాని కోసం రైతుల దగ్గర నుంచి 33 వేల ఎకరాలు తీసుకున్న టిడిపి ప్రభుత్వం, అలాగే అమరావతి రాజధాని మార్చబోమని చెప్పి మాట మార్చిన వైసీపీ పార్టీ వారిని ప్రశ్నించక, ఆనాడు, నేడు అమరావతి ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీ మీద నిందలు వేయడం సరి కాదు అని పద్మ గారు హెచ్చరించారు. సబ్జెక్టు తో మాట్లాడు, అవగాహన రాహిత్యంతో మాట్లాడి ఉన్న పరువు పోగొట్టుకోకు అని పసుపులేటి పద్మ గారు హెచ్చరించారు.

### జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేతకారులను సన్మానించిన జనసైనికులు



జగ్గయ్యపేట ( జనస్వరం) : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని షేర్ మొహమ్మద్ పేట గ్రామంలో ఉన్నటువంటి చేనేత వస్త్రకారులని నియోజకవర్గ నాయకులు ఈమని కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన పార్టీ తరుపున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్ మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం ఆగష్టు 7న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు అని భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది. చేనేత అని గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు అని అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేతరంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశ్యంతో జాతీయ చేనేత దినోత్సవంను ఏర్పాటుచేయడం జరిగింది అని ఆయన తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా, చేనేత కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, అంతరించిపోతున్న చేనేత కలను పరిష్కరించాలని జనసేన పార్టీ తరుపున కోరుచున్నామని ఆయన తెలిపారు.

### జనసేన టీమ్ జె. సి. ఎఫ్. ఆధ్వర్యంలో ప్రధాన రహదారికి మరమ్మతులు




పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ మెయిన్ గేట్ ఎదురుగా ఉన్న సెయింట్ జోసఫ్ స్కూల్ నుంచి ఇండస్ట్రీల్ కాలనీ, జనతా కాలనీ, సెయింట్ ఆన్ కాలేజీ, ఆసుపత్రి ప్రధాన రహదారిని చాలా సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులు, అధికారులుకు ప్రజలు ఎన్ని సార్లు విన్నవించినా, అసలు పట్టించుకోని కారణంగా, రహదారి పెద్ద పెద్ద గోతులు పడి పాదచారులు, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రజలు తరచు ప్రమాదాలుకు గురి అవుతున్నారు. ఈ పరిస్థితి గమనించిన స్థానిక జె.సి. ఎఫ్. (జనతా కాలనీ ఫ్రెండ్స్) టీమ్ తమ స్వంత నిధులు ఖర్చుపెట్టి, జనసేన కార్యకర్తలు శ్రమదానంతో రహదారికి మరమ్మతులు చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 62వ వార్డు బిజెపి, జనసేన అభ్యర్థి ములకలపల్లి ప్రకాష్ హాజరయ్యారు. అనంతరం వారి చేతులు మీదుగా రహదారి మరమ్మతుల పనులు ప్రారంభించారు. ఈ పనులను జనసేన నాయుకులు శ్రీ శ్రీకాంత్, శ్రీ నగేష్, శ్రీ మనోహర్, శ్రీ పరమేష్, శ్రీ మణీంద్ర గార్లతో పాటు బిజెపి నాయుకుడు శ్రీ ములకలపల్లి ప్రకాష్ పనులను పర్యవేక్షించారు.

### జనసేన ఆధ్వర్యంలో దివ్యాంగులు మహాసేన మరియు సహచర దివ్యాంగుల సంఘాలు నిరసన



విశాఖపట్నం ( జనస్వరం ) : దివ్యాంగులు మహాసేన మరియు సహచర దివ్యాంగుల సంఘాలు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం, జీవీఎంసీ ఎదురుగా ఉన్న మహాత్మ గాంధీ విగ్రహం నందు దివ్యాంగులుకు కేటాయించిన 4% ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించాలని, అలాగే రాజకీయ 5% రిజర్వేషన్ కల్పించాలని, ప్రభుత్వం సంక్షేమ పథకాలు కన్నా ఆత్మగౌరవంతో కూడిన జీవన ఉపాధి కల్పించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దివ్యాంగులకు న్యాయం చేకూరాలని బిజెపి మరియు జనసేన పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇంచార్జి సందీప్ పంచకర్ల గారు, జనసేన పార్టీ నాయకులు శివ ప్రసాద్ గారు, సతీశ్ గారు, బిజెపి నాయకులు ఫణీంద్ర భూపతి గారు, విశాఖ జిల్లా జనసేన నాయకులు బి.వి.కృష్ణయ్య గారు, భీమిలి నాయకులు సంతోష్ బరాటం, ప్రసాద కుభిరెడ్డి, సాయి కృష్ణ, సాయికిరణ్, రామన్ సుబ్బారావు, జనసేన కార్యకర్తలు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### శృంగవరపుకోటలో కరోనా నివారణ చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ గారికి వినతి పత్రం ఇచ్చిన జనసైనికులు



శృంగవరపుకోట ( జనస్వరం ) : శృంగవరపుకోటలో జనసేన, బీజేపీ కరోనా నివారణ చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ గారికి వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వం కరోనా వైరస్ నివారణ పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడి తగు తక్షణమే నివారణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శృంగవరపుకోట నియోజకవర్గ జనసేన నాయకులు వబ్బిన సన్యాసినాయుడు మాట్లాడుతూ అధికారులు ట్రేసింగ్, టెస్టింగ్, ట్రీట్మెంట్ వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలాగే క్వారంటైన్ సెంటర్లలో ఉంచి రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యస్. కోట నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాద్ రూపేష్, జనసేన నేతలు వి. సతీష్ మారే రాజు తది తరులు పాల్గొన్నారు.

### భవనపాడు గ్రామంలో టెక్కలి జనసేన ఇంఛార్జ్ కణితి కిరణ్ పర్యటన

( మొదటి పేజీ తరువాయి )

వారి తల్లిదండ్రులు కిరణ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే కిరణ్ గారు కలెక్టర్ గారికి తను 2వ తేదీనే email లో విషయం తెలియచేయడం జరిగినది అని చెప్పి తమ పార్టీ గల్ఫ్ విభాగానికి చెప్పి త్వరలోనే అన్ని విషయాలు తెలియజేస్తానని భరోసా ఇవ్వడం జరిగినది. అలానే భవనపాడు పోర్ట్ స్థల పరిశీలన ప్రక్రియ మొదలుపెట్టడం అయిన ఈ తరుణంలో భవనపాడు యువత, పెద్దవాళ్ళను ఆయన కలసి వారి డిమాండ్లను వినడం జరిగినది. దారిలో సెలగపేట యువత తన దృష్టికి తీసుకువచ్చిన తమ ఊరి చెరువులను 80 ఎకరాలను పోర్టు పరిశీలన భుముల నుండి తప్పించాలని వినతిపత్రం అందించారు. వారి వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో భవనపాడు జనసైనికులు, నియోజకవర్గ నాయకులు నర్సిపురం శేఖర్, లమ్మత శ్రీనివాస్, యడియూరు చిన్నారెడ్డి, భీమారావు లింగుడు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా ౨౦౦ మొక్కలు నాటిన జనసైనికులు



మాడుగుల ( జనస్వరం ) : జనసేనాని పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజును పురస్కరించుకొని, మాడుగుల నియోజకవర్గం, ఖండివరం గ్రామంలో సహాయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ బొయిదాపు కిరణ్ గారి ఆధ్వర్యంలో 200 మొక్కలను నాటడం జరిగింది. బొయిదాపు కిరణ్ మాట్లాడుతూ గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా అధ్యక్షుల వారి పుట్టిన రోజులోపు నియోజకవర్గ వ్యాప్తముగా కొన్ని వేల మొక్కలు నాటటానికి శ్రీకారం చుట్టామని, అదే విధంగా ప్రతి ఒక్కరు తమ పరిధిలో మొక్కలు నాటి అధ్యక్షుల వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపవలసినదిగా కోరుచున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనాధు విజయ్, వాసు, రెడ్డి త్రినాధ్ , రామకృష్ణ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## SC, ST సబ్ ప్లాన్ నిధులను వినియోగించి రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పన తక్షణం చేపట్టాలి - జనసేన డిమాండ్.



కడప ( జనస్వరం ) : కడప నగర కమిటీ అధ్యక్షుడు మాలే శివ గారి నాయకత్వంలో జనసేన పార్టీ 18వ డివిజన్ ఇంఛార్జి అతికారి నాగేంద్ర ఆధ్వర్యంలో జనసేన పార్టీ బృందం AL కాలనీ పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కడప నగర అధ్యక్షుడు మాలే శివ లీగల్ సెల్ నాయకులు తోట బాలసుబ్రమణ్యం మాట్లాడు కడప నగర కార్పొరేషన్ 18 వ డివిజన్ పరిధిలోని AL కాలనీ ఏర్పడి దాదాపు 20కి పైగా సంవత్సరాలు అవుతున్నప్పటికీ కాలనీలో మెజారిటీ ప్రజలు ఎస్. టి.లు అయినప్పటికీ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వినియోగంలోకి తీసుకురాకుండా కార్పొరేషన్ అధికారులు AL కాలనీని మురికి కూపంగా మార్చారు. కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి ఏ ఎల్ కాలనీ కి ఇన్ని సంవత్సరాల పాటు కనీస మౌలిక వసతులు అయినటువంటి మురికి కాలువలు రోడ్లు ఏర్పాటు చేయలేకపోవడం కార్పొరేషన్ అధికారులకు ST వర్గానికి చెందిన ప్రజల పైన ఉన్న నిర్లక్ష్య వైఖరే కారణమన్నారు. ఒకపక్క ప్రభుత్వం వన్ ఎస్ సి ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ద్వారా సదరు ప్రజలు నివసిస్తున్న అటువంటి ప్రాంతాలలో/ కాలనీలలో వెనుకబాటుతనాన్ని పారద్రోలి అభివృద్ధి చేయడానికి కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తూ ఉన్నప్పటికీ సదరు నిధులను వినియోగించే ఆయా ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంలో లో కడప నగరపాలక సంస్థ వైఫల్యం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా కడప నగరపాలక సంస్థ కమిషనర్ గారు ఏ ALకాలనీ ప్రజల కష్టాలను గుర్తించి కాలనీలో అవసరమైనటువంటి రోడ్లు మురికి కాలువలు పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను తక్షణం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర పార్టీ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసన్న, కార్యదర్శి కే.సురేష్ బాబు, సందీప్ , తిరుపాల్ నాయక్, గిరి, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు అందించాలని ప్రభుత్వ అధికారులను కోరుతున్న జనసైనికులు.



ఎచ్చర్ల ( జనస్వరం ) : ఎచ్చెర్ల నియోజకవర్గంలో , లావేరు మండలం, మరియు ఎచ్చెర్ల జి. సిగడాం, పొందరు ఆనుకొని ఉన్న మడ్డువలస కుడి కాలువ నుండి వస్తున్న సాగు నీరు గత కొన్ని సంవత్సరాలుగా రాకపోవడం వల్ల చాలా గ్రామాల రైతులు సుమారుగా 5వేల కుటుంబాలు ఈ రిజర్వాయర్ పై ఆధారపడి బతకడం జరుగుతుంది. సుమారుగా 6వేల ఎకరాలకు సాగు నీరు లభిస్తుంది. వీరికి జీవనోపాధి లేక వలసలు కూడా వెళ్లిపోవడం జరుగుతుంది. ఈ యొక్క సమస్యను ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు శ్రీమతి శ్రీ కాంతిశ్రీ గారు మరియు చిరంజీవి యువత అధ్యక్షులు డా. విశ్వకషేన్ గారికి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పైడిరాజు, దుర్గారావు, శ్రీను, బాబాజీ, సింహాచలం, జయప్రకాశ్, నికిల్, అమీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమస్య పై వెంటనే రిజర్వేయర్ దగ్గరకు వెళ్లి తెలుసుకొని JE సుబ్బారావు గారికి, మరియు, శ్రీకాకుళం DEE మరియు, సూపరిండెంట్ గారికి ఈ సమస్యను శ్రీమతి శ్రీ కాంతి శ్రీ గారు జనసేన కార్యకర్తలు సాగునీరు అందించాలని జనసైనికులు అధికారులని కోరారు.

## అనకాపల్లిలో మాస్కులు పంపిణీ చేసిన జనసేన నాయకుడు

( మొదటి పేజీ తరువాయి )

పరచూరి భాస్కరరావు గారి అధ్వర్యంలో ఉచితంగా మాస్కులు పంపిణీ చేశారు. భాస్కరరావు గారు మాట్లాడుతూ ఈ కరోనా విపత్కర సమయంలో జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు జనసేన జనసేవ కార్యక్రమాలు చేయడం జరుగుతోంది. అందులో భాగంగా మారిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవానికి విచ్చేస్తున్న భక్తులు మాస్కులు ధరించట్లేదని మా దృష్టికి రావడంతో భక్తులకు మాస్కులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే జాతరకు వచ్చే భక్తులు కూడా తప్పనిసరిగా మాస్కులు ధరిస్తూ, సామాజిక దూరం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు పరచూరి భాస్కరరావు గారు మరియు ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు తాకాశి సత్యం దొర, భర్ర్నికాసరాము, బుద్ధ రామదాసు, అప్పికొండ గణేష్, నాగు, కోట్నీ సూరిబాబు, యేసు నాయుడు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## పొలాలలో పనిచేస్తున్న కూలీలకు మాస్క్ లు, శానిటైజర్లు పంపిణీ చేసిన జనసైనికులు



జగ్గయ్యపేట ( జనస్వరం ) : జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం మక్కపేట గ్రామంలో పొలంలో పనిచేస్తున్నటువంటి కూలీలకు నియోజకవర్గ సమన్వయకర్త బాడిశ మురళీకృష్ణ ఆధ్వర్యంలో పొలంలో పనిచేస్తున్నటువంటి కూలీలకు కరోనా అలాగే కూలీలకు కరోనా మహమ్మారి కారణంగా మాస్క్, శానిటైజర్ లు పంపిణీ చేశారు. అలాగే కూలీలకు కరోనా పట్ల అవగాహన కల్పించారు. పొలం పనులకు వెళ్లేటప్పుడు వాహనాలలో భౌతికదూరం పాటించాలని నిరంతరం మాస్క్ లని ధరించాలని పొలంలో పనులు చేసేటప్పుడు, కూడా భౌతికదూరం పాటిస్తూ పనులు చేసుకోవాలని తరచుగా చేతులను శుభ్రపరుచుకుంటూ ఉండాలని ఇలా తగు జాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి వైరస్ మన దరికి చేరదని వివరించారు. పల్లెల్లో కరోనా వచ్చిన వ్యక్తిని వివక్షతో చూడడం సరికాదని బాడిశ మురళి కృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొత్రపాటి గోపిచంద్, రామకృష్ణ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి యువత గౌరవ అధ్యక్షులు గారితల్లి సుశీలమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా సీలింగ్ ఫ్యాన్స్ వితరణ చేసిన జనసైనికులు



నెల్లూరు ( జనస్వరం ) : చిరంజీవి యువత గౌరవ అధ్యక్షులు A.రాజ్ కుమార్ గారితల్లి సుశీలమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా నెల్లూరు నగరం లోని గీతమయి వృద్ధ ఆశ్రమం వారికి 10 సీలింగ్ ఫ్యాన్లులు ఇవ్వడం జరిగింది. కరోనా లాక్ డౌన్ వల్ల రాజ్ కుమార్ కుటుంబ సభ్యులకు బదులుగా చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు చేతుల మీద ఆశ్రమ నిర్వహకులు పాండుకి సీలింగ్ ఫ్యాన్స్ అందజేశారు. కొట్టే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుశీలమ్మ గారు మంచి సేవా భావాలు గల పిల్లలని జన్మనిచ్చారని, ఆ తల్లి సేవాభావాలను కుమారులు అందిపుచ్చుకున్నారని అని అన్నారు. ఈ వృద్ధ ఆశ్రమము లో పెద్దల ఆశీస్సులు ఉండాలని, సుశీలమ్మ ఆత్మ శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొట్టే వెంకటేశ్వర్లు, p. హరిక్రిష్ణ, మురళి, ఉదయ్ ఆశ్రమ నిర్వహకుడు పాండు తదితరులు పాల్గొన్నారు.

## మూడు రాజధానుల గురించి నెల్లూరు జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో సమావేశం



నెల్లూరు ( జనస్వరం ) : 2014కు ముందు ఆంధ్రప్రదేశ్ ని రెండు ముక్కలుగా అడ్డగోలుగా విభజన చేసి ప్రత్యేక హోదా ఇస్తానంటూ మాయమాటలు చెప్పి ఇవ్వకుండానే ఆంధ్ర రాష్ట్రానికి ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ. అప్పట్లో పవన్ కళ్యాణ్ గారు తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ హఠావో అంటూ పిలుపుని ఇచ్చి ప్రజల తరపున నిలబడ్డారు. అనంతరం అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ గ్రాఫిక్స్ లో మాయాజాలం చేసి సింగపూర్ తరహా లో రాజధాని నిర్మించాలని చెప్పి ల్యాండ్ పూలింగ్ పేరుతో 32 వేల ఎకరాలు సంవత్సరానికి 3 సార్లు పండే భూమిని రైతుల వద్ద తీసుకున్నారు. ఆ సమయంలో కూడా పవన్ కళ్యాణ్ గారు వేల ఎకరాల సేకరణ అవసరం ఏముంది మూడు వేల ఎకరాల్లో సరిపోతుందని ఒకవేళ 32 వేల ఎకరాలు అవసరం అయితే రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రభుత్వం వారు మారవచ్చు, అని ప్రజా రైతుల శ్రేయస్సు దృష్ట్యా రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని భూములను త్యాగం చేసే రైతులకు చట్టబద్ధంగా రక్షణ కల్పించాలని ఆరోజే తెలియజేశారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న వైసిపి ప్రభుత్వం దీనిని వ్యతిరేకించకపోగా, ప్రాంతీయ సమస్యలు సృష్టించబోమని మూడు వేల ఎకరాలు చాలదని 32 వేల ఎకరాలు తీసుకోవాల్సిందేనని వంతపాడారు. ఇపుడు వైసీపీ, టీడీపీ ఇరు రాష్ట్రాలు అమరావతి ప్రజలను మోసం చేయడం చూస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నెల్లూర్ జిల్లా నాయకులు గునుకుల కిషోర్ కుమార్ , కొట్టే వెంకటేశ్వర్లు , Dr. అజయ్ కుమార్ , సుల్తాన్ బాషా మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లో నివాసం ఉంటున్న వృద్ధురాలికి ఇంటిని నిర్మిస్తున్న జనసేన నాయకులు

( మొదటి పేజీ తరువాయి )

జగ్గంపేట జనసేన పార్టీ ఇంఛార్జ్ శ్రీ పాతంశెట్టి సూర్యచంద్ర గారు ఆ వృద్ధురాలికి సెప్టెంబర్ 2వ తేదీ నాటికి ఇల్లు కట్టించి ఇస్తానని హామీ ఇవ్వడమే కాకుండా, పనులను ప్రారంభించడం జరిగింది. సూర్య చంద్ర గారు మాట్లాడుతూ శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధనలో నడవడం మాకు చాలా సంతోషంగా ఉందని, ఇలాగే మానవత్వంతో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ పార్టీ బలోపేతానికి కష్టపడతాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### చట్టాలపై ప్రచారం తప్ప మహిళల మానప్రాణాలకు రక్షణ ఏది ?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దిశ చట్టం తయారు చేయడం సంతోషకరం అయినా, ఆ చట్టం అమలుకాక ఆడపిల్లల రక్షణకు ఉపయోగకపడక పోవడం బాధాకరం. రాష్ట్రంలో దిశ చట్టానికి కల్పించిన ప్రచారం, ఆ దిశ చట్టంను అమలు చేయకపోవడంలో బాధ్యతారాహిత్యం కనిపిస్తోంది. మన రాష్ట్రానికి మహిళా హోమ్ మంత్రిగా ఉండి కూడా తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. ప్రచారం తప్ప మహిళల మానప్రాణాలకు రక్షణ లభించడం లేదు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం పరిధిలోని శివాపురం తండాలో గిరిజన మహిళ శ్రీమతి రమావత్ మంత్రుబాయిని అధికార పార్టీకి చెందిన ఓ వడ్డీ వ్యాపారి ట్రాక్టర్ తో తొక్కించి హత్య చేయడం అమానవీయం. ఆ ఘటన గురించి తెలుసుకొంటే హృదయం ద్రవించింది. మృతురాలి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. అటవీ భూమిని సాగు చేసుకొంటున్న ఆ గిరిజన కుటుంబంపై కిరాతకానికి పాల్పడ్డ ఆ వడ్డీ వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అటవీ భూమిని తనఖాపెట్టుకోవడమే చట్టరీత్యా నేరం. ఆ భూమిని స్వాధీనం చేసుకొని, శ్రీమతి మంత్రుబాయి కుటుంబాన్ని ఆ భూమిలోకి అడుగుపెట్టకుండా చేశారని తెలిసింది. గిరిజనులపై ఈ విధంగా దౌర్జన్యాలకు పాల్పడుతూ, అటవీ భూములను గుప్పిటపెట్టుకొంటున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి. అధికార పార్టీ అండ ఉండటంతో సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు అనే ప్రజల ఆందోళనపై ప్రజాస్వామ్యవాదులు, గిరిజన సంఘాలు దృష్టిపెట్టాలి.

కర్నూలు జిల్లా వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో వాగు వంతెన నిర్మాణపనుల దగ్గర పని చేసే ఓ గిరిజన మహిళపై సామూహిక అత్యాచారం చోటు చేసుకొంటే పోలీసులు కేసు నమోదు చేసుకోలేదని వివిధ మాధ్యమాల ద్వారా తెలిసింది. భర్త కళ్లెదుటే అత్యాచారం చేశారని బాధితురాలు చెప్పినా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇక చట్టాలు చేసి ఏమి ప్రయోజనం? మహిళకు ఏ కష్టం వచ్చినా ఎక్కడైనా ఫిర్యాదు చేసేలా తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ముఖ్యమంత్రి చెప్పుకొంటున్నా క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదు. కర్నూలు జిల్లాలో తన బిడ్డ సుగాలీ ప్రీతిపై అత్యాచారం చేసి చంపేశారని ఆమె తల్లి ఏళ్ల తరబడి పోరాడాల్సి వచ్చింది. ఆమెకు మద్దతుగా జనసేన కర్నూలులో ర్యాలీ చేస్తే తప్ప కేసును సిబిఐకి అప్పగించలేదు. ప్రతి కేసు విషయంలో చర్యల కోసం ప్రజలకు రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి నెలకొన్నట్లు ఉంది.

ఇటీవల రాజమండ్రి దగ్గర ఒక దళిత మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం చోటు చేసుకొంది. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో తరచూ చోటు చేసుకొంటున్నా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించడం లేదు అంటే వారిపై రాజకీయ ఒత్తిళ్ళు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం అవుతోంది. దళిత వర్గానికి చెందిన మహిళ హోమ్ శాఖ మంత్రిగా ఉన్న రాష్ట్రంలో మహిళలపై ఇలాంటి అమానుషాలు చోటు చేసుకోవడం బాధాకరం. శివాపురం తండా, వెలుగోడు ఘటనలకు బాధ్యులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి. వీటికి సంబంధించిన కేసుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినవారిపై చర్యలు తీసుకోవాలి.

### అమరావతి రైతులకు అండగా జనసేన

( మొదటి పేజీ తరువాయి )

శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ "కరోనా మహమ్మారి విలయ తాండవం చేస్తోంది. ప్రపంచ దేశాలన్నీ అన్ని విధాలా కునారిల్లుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రాజకీయాల్లాంటివి మాట్లాడటం బాధ్యతాయుతం కాదు అని మన పార్టీ భావించింది. అయితే ఇలాంటి విపత్కర సమయంలో కూడా ప్రజలకు సమస్యలు సృష్టిస్తున్నారు. రాష్ట్రం ఆర్థికంగా కుదేలైంది. కరోనా నివారణ చర్యలు చేపట్టలేక రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. ఆసుపత్రుల్లో సరైన సేవలు లేవు. ఈ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు రాజధాని వికేంద్రీకరణ పేరుతో ఓ క్రీడకు తెర తీశారు. పాత కక్షల కోసమో, ప్రస్తుత క్లిష్ట స్థితి నుంచి బయటపడేందుకో రాజధాని అంశాన్ని పాలకపక్షం నడిపిస్తోంది.

#### వైసీపీ, తెలుగుదేశం పెద్దలను నిలదీయండి

ప్రస్తుతం ఉన్న ప్రతిపక్ష, అధికార పక్ష పార్టీలు రెండూ కూడా ప్రజలను మభ్యపెడుతున్నాయి. లక్ష కోట్లతో రాజధాని నిర్మిస్తాం అని చెప్పిన టీడీపీ, రాజధానిని మారుస్తామని చెప్పిన వైసీపీ నిర్ణయంలో జనసేనకు ఎటువంటి సంబంధం లేదు. అలాంటప్పుడు జనసేనను ఎందుకు ప్రశ్నిస్తున్నారు. బాధ్యాతాయుతమైన పార్టీగా అమరావతి రైతులకు అండగా ఉంటాం.

#### పార్టీ ఆర్థికావసరాలకు అనుగుణంగా రాజధానిని మార్చుకుంటారా ?

వ్యక్తిగత అజెండాలు, పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా రాజధానులు ఉండవు. తమ పార్టీ ఆర్థికావసరాలకు అనుగుణంగా రాజధానులను మార్చుకొంటామంటే కుదరదు. భారతీయ జనతా పార్టీ నాయకులతో మాట్లాడినప్పుడు కూడా రాజధానిగా అమరావతే ఉండాలని, అందుకు సూత్రప్రాయంగా కట్టుబడి ఉన్నామని చెప్పారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గారుతో భేటీ అయినప్పుడు కూడా అమరావతి గురించి చర్చించాం. అమరావతికి నిధులు ఇస్తామని ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు సుముఖత వ్యక్తం చేయగా, రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో నిధులు ఆగిపోయాయని చెప్పారు.

గతంలో నేను శ్రీ నరేంద్ర మోది గారిని కలిసినప్పుడు మాకు రాజధాని లేదు అని చెప్పినపుడు, ఆయన నాతో మహారాష్ట్రతో గుజరాత్ కూడా విడిపోయినపుడు రాజధాని లేదు. క్రమక్రమంగా పెంచుకుంటూ అభివృద్ధి చేశాం. మీరు కూడా హంగులు, ఆర్భాటాలు లేకుండా రాజధానిని నిర్మించుకోండి అన్నారు.

#### టీడీపీ, వైసీపీ రెండు పార్టీలు ఒకటే

నాడు టీడీపీ ప్రభుత్వం రాజధాని కోసం మొదటగా 3 వేల ఎకరాలు అని చెప్పి, తర్వాత 33 వేల ఎకరాల భూ సమీకరణ చేపట్టింది. భూములు ఇవ్వని రైతుల మీద అసైన్డ్ భూములు ఉన్న వారిపైనా బలవంతంగా భూ సమీకరణ చట్టం ప్రయోగించబోయింది. 2015లో పెనుమాక, బేతంపూడి, ఉండవల్లి, నిడమర్రు గ్రామాల రైతులు వారి బాధను నా దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు నేను వారికి అండగా నిలిచాను. అప్పుడు కూడా ప్రభుత్వాన్ని నిలదీశాను ఇన్ని వేల ఎకరాల భూమి అవసరం లేదని, ఒకవేళ తీసుకున్నట్లయితే ఇప్పుడు ఉన్న ప్రభుత్వం, మళ్ళీ అధికారంలోకి రాకపోతే పరిస్థితి ఏంటని ప్రశ్నించాను.

తొలి నుంచి ఇప్పటి వరకూ జనసేన చెబుతున్నది ఒకటే మాట – రైతు కన్నీరుపై రాజధాని నిర్మించవద్దు అని. తెలుగుదేశం, వైసీపీలు రెండూ ఒకటే. రాజధానికి సమీకరణ చేస్తున్న సమయంలో వీళ్ళు ఒకే విధంగా వ్యవహరించారు. చిన్న రైతుల్లో కూడా పెద్ద ఆశలు కల్పించారు. రెండు సెంట్లు, మూడు సెంట్లు ఉంటే కూరగాయలో, పూలో పండించుకొని బతికే చిన్నపాటి రైతులు కూడా రాజధానికి భూములు ఇచ్చారు. ఈ రెండు పార్టీలు రాజధానికి అనుకూలంగా ఉన్నాయనుకోవడం వల్లే భూములు ఇచ్చారు. ఇప్పుడు రైతుల జీవితాలను ఛిద్రం చేశారు. రాజధాని రైతుల ఆవేదనకు, అమరావతి నుంచి రాజధాని తరలిపోవడానికి ఆ రెండు పార్టీలు సంజాయిషీ ఇవ్వాలి.

#### విభజన జరిగింది తెలంగాణలో భూ వ్యవహారం వల్లే

ఉమ్మడి రాష్ట్రంలో 2004లో ఏర్పాటైన ప్రభుత్వ పాలనలో హైదరాబాద్ చుట్టూ సాగించిన భూ వ్యవహారాలు, లావాదేవీల వల్లే తెలంగాణ ప్రాంత ప్రజల్లో ఆవేదన గూడుకట్టుకొంది. రింగ్ రోడ్లు, ఎస్ఈజెడ్ లు అంటూ భూములు తీసుకొని కొందరికే ఇవ్వడంతో పేద ప్రజల్లో ఆగ్రహం వచ్చింది. అది రాష్ట్ర విభజనకు దారి తీసింది. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల మధ్య చిచ్చు రేపేలా వైసీపీ ప్రభుత్వం రాజధాని వికేంద్రీకరణ అంశాన్ని తీసుకువచ్చింది. ఈ మూడు ప్రాంతాల ప్రజల మధ్య ఎప్పుడూ సఖ్యత ఉంది. ఆ సుహృద్భావ వాతావరణాన్ని రాజధానుల పేరుతో పాడు చేయవద్దు. ప్రాంతీయ విభేదాలతో మరోసారి విడిపోయే స్థితి తీసుకురాకుండా చూడాలి. రాజధాని వికేంద్రీకరణ అంశంపై జనసేన పార్టీ న్యాయకోవిదులతో, నిపుణులతో కూలంకషంగా చర్చించి ముందుకు వెళ్తుంది" అన్నారు.

#### ప్రభుత్వమే ప్రజలను మోసగిస్తోంది: శ్రీ నాదెండ్ల మనోహర్ గారు

రాజధాని నిర్ణయం అనేది ప్రభుత్వ నిర్ణయం కాదు. ఇది ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేసినది కాదు. ఒక పార్టీ యొక్క, ఒక వ్యక్తి యొక్క నిర్ణయమే ఈ రాజధాని తరలింపు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులకు కూడా ఈ సమాచారం తెలియదు అంటే ఎంత అమానుషంగా జరుగుతుందో మనం గ్రహించవచ్చు. టీడీపీ ప్రభుత్వం కూడా బలమైన చట్టాలు కూడా చేయకపోవడం కూడా అశ్రద్ధ వహించింది. ఈ అయిదేళ్లు శ్రీ చంద్రబాబు గారు దీక్షలు, ఏడుపులు అంటూ కాలయాపన చేశారు. తెలుగు దేశం ప్రభుత్వం తప్పుటడుగులు వేసి అమరావతి రైతులను నష్టపరిచింది. వైసీపీ ప్రభుత్వం కూడా ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నపుడు రాజధానిగా అంగీకరించి, ఇపుడు వారు అధికారంలోకి రాగానే రాజధానిని మార్చడం నియంత పాలన లాగా కొనసాగుతోంది.

#### రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడాలి: శ్రీ కె.నాగబాబు గారు

అప్పుడూ, ఇప్పుడూ రాజధాని నిర్ణయం మీద కట్టుబడి ఉన్న పార్టీ ఏదైనా ఉందంటే అది జనసేన పార్టీ మాత్రమే. శ్రీ చంద్రబాబు గారు గతంలో చేసిన తప్పులనే శ్రీ జగన్ వాటిని అవకాశాలుగా మలుచుకొని రాజధాని తరలిస్తున్నారు. అయితే ఇప్పుడు మనకి ఉన్న ఒక్క అవకాశం న్యాయపరంగా పోరాడటం. ఈ అంశం ఒకటి రెండు రోజుల్లో తేలే అంశం కాదు. సుదీర్ఘమైన పోరాటానికి మానసికంగా సిద్ధంగా ఉండాలి. శ్రీ శివ శంకర్ గారు మాట్లాడుతూ అమరావతి ఉద్యమం నీరు గారుతున్న సందర్భంలో జనసేన పార్టీ ఊపిరి పోసిందని గుర్తు చేశారు. రాజధాని ఉద్యమం ప్రజా ఉద్యామం కాకుండా, ఒక కులానికే అంటగట్టడంలో వైసీపీ పార్టీ కొంత మేర విజయం సాధించింది. మనం దీనిని వ్యతిరేఖించాలి. శ్రీ బొలిశెట్టి గారు మాట్లాడుతూ మూడు రాజధానుల విధానమే తప్పు, ఒక కోర్టు పెట్టి జ్యూడీషియల్ క్యాపిటల్ అని ఎలా అంటారు? ఇది న్యాయపరంగా నిలబడదు. ఈ విషయమై జనసేన లీగల్ సెల్ తరపున కూడా బలంగా న్యాయస్థానంలో పోరాడతామని హామీ ఇచ్చారు.

ఈ కాన్ఫరెన్స్ సమావేశంలో శ్రీ బొలిశెట్టి సత్య గారు, శ్రీ శివ శంకర్ గారు, శ్రీ కందుల దుర్గేష్, శ్రీ కోన తాతారావు, శ్రీ హరిప్రసాద్ , శ్రీ పితాని బాలకృష్ణ, శ్రీ మనుకాంత్ రెడ్డి, శ్రీ బి. నాయకర్, శ్రీ పంతం నానాజీ, శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, శ్రీ కనకరాజు గారు పాల్గొన్నారు.

### జనసైనిక్ పంచ్

డా. సందీప్ పంచకర్ల ( జనసేన భీమిలి ఇంఛార్జ్ )

- ఎన్నికల ముందు, రాజధానిని మార్చే ఉద్దేశం తమకు లేదని సాక్షాత్తు వైసీపీ మేనిఫెస్టో రూపకర్త తెలియజేశారు. చంద్రబాబు నాయుడు గారు గనుక 2019 కల్లా అమరావతి సీడ్ క్యాపిటల్ గనుక పూర్తి చేసి ఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు.
- అమరావతిలో అవకతవకలు జరిగాయని, అందుకే రాజధాని మార్పు అంటున్న వైసీపీ పార్టీ ప్రభుత్వం, టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.
- టీడీపీ- వైసీపీ అంతర్గత విభేదాల వల్ల ప్రజల ఇబ్బంది పడుతున్నారు. అమరావతి విషయంలో మొదటి నుంచి జనసేన పార్టీ నాయకులు ఓకే మాట మీద ఉన్నారు.

## జనసేన హెల్పింగ్ హ్యాండ్స్-కువైట్ వారి అధ్వర్యంలో జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారి పుట్టిన రోజు సందర్భంగా 35 రోజుల సేవా కార్యక్రమాలు

న్యూస్ ( జనస్వరం ) : జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను జనసేన హెల్పింగ్ హ్యాండ్స్-కువైట్, వ్యవస్థాపక అధ్యక్షులు గంగారపు చంద్రశేఖర్, కంచన శ్రీకాంత్ గారి అధ్వర్యంలో దాతల సహకారంతో 35 రోజుల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

1 వరోజు ( 01 ఆగష్టు )

కడప నగరంలో లాక్ డౌన్ కారణంగా ఇబ్బందులు పడుతున్న 10 మంది బ్రాహ్మణ కుటుంబాలకు బియ్యం ప్యాకెట్, 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.



2 వరోజు ( 02 ఆగష్టు )

శ్రీతిరుమలశెట్టిత్యాగరాజు, శ్రీగుర్రంకొండశివ, రాయల్ గార్ల ఆధ్వర్యంలో ఈరోజు రైల్వేకోడూరు నియోజవర్గంలో ఒక నిరుపేద వికలాంగురాలు కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది.



3 వరోజు ( 03 ఆగష్టు )

కడప నగరంలోని మైనార్టీ పేద విద్యార్థులకు అయేషా, నజీమా, ఆసియాలకు జనసేన మైనార్టీ కార్యకర్తలు అమీర్, షరీఫ్, గార్ల చేతుల మీదుగా 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.



4 వరోజు ( 04 ఆగష్టు )

పెరుమాళ్ళపల్లి గ్రామ నివాసి సుబ్రహ్మణ్యం తాతిరెడ్డి గారికి దాతలు వెంకటరమణ గారు 10000 రూ ఆర్థిక సహాయం, సీతారాం గారు నిత్యావసర వస్తువులు కూరగాయలు సహాయం తాతిరెడ్డి గారి కుటుంబనికి అందజేశారు.



5 వరోజు ( 05 ఆగష్టు )

వెదురుకుప్పం మండలం, పెరుమాళ్ళపల్లి గ్రామనివాసి సుబ్రహ్మణ్యం గారు 2 సం.లక్రితం యాక్సిడెంటయి బాధల్లో వుంటే ఆయన్ని పరామర్శించి 10,000 రూపాయలు నిత్యావసర వస్తువులు & కూరగాయలు అందించారు.



6 వరోజు ( 06 ఆగష్టు )

బుద్ధాయిపల్లిలోని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి మధు కుటుంబానికి జనసేన సేవాదళ్ కోఆర్డినేటర్ రంజిత్ కుమార్ అధ్యక్షతన ఐదు వేల రూపాయల విలువ గల రెండు బియ్యం ప్యాకెట్లు, ఇంకా 20 రకాల నిత్యవసర సరుకులు రెండు నెలలకు సరిపడా అందజేశారు.



7 వరోజు ( 07 ఆగష్టు )

కడప నగరంలోని చిన్నరాయుడుస్వామి దేవాలయంనందు కృష్ణవేణమ్మ,దేవమ్మ అనే ఇద్దరి నిరుపేదకుటుంబాలకు ఒక్కొక్కరికి 5వేల రూపాయలు విలువగల నిత్యవసర సరుకులకిట్లను అందజేసినారు.



8 వరోజు ( 08 ఆగష్టు )

క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కడప నగరానికి చెందిన లక్ష్మీకుమారి గారికి జనసేన హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ సభ్యులు 5వేల రూపాయలు నిత్యవసర సరుకులు & 5వేలరూపాయలు ఆర్థికసహాయం ఆమె భర్త ప్రసాద్ శర్మ గారికి అందజేశారు.



## సంధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనసైనికుల అన్నదాన కార్యక్రమం

నంద్యాల ( జనస్వరం) : నంద్యాల పట్టణంలో సంధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక NGO's కాలనిలో అనాధ పిల్లలకు జనసైనికుల అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సంధ్య ఫౌండేషన్ ఫౌండర్ నాని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇలాంటి పేద వారికి సహకరించాలని, చాలా మంది పేద వారు అన్నం లేక చాలా అవస్థలు ఎదుర్కొంటున్నారని అలాంటి వారికి ఈ సమయంలో అందరూ చేదోడువాదోడుగా ఉండాలని కోరారు. అలాగే రానున్న రోజుల్లో సంధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, ప్రసాద్, అశోక్, శివ, సతీష్, హుస్సేన్, అనిల్ మరియు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## రాకపోకలకు అంతరాయం కలిగిన ఫ్లై ఓవర్ పై దృష్టి సారించాలని కోరుతున్న జనసైనికులు

జగ్గయ్యపేట (జనస్వరం) : జగ్గయ్యపేట నియోజకవర్గంలో చిల్లకల్లు గ్రామంలో వేసినటువంటి ఫ్లైఓవర్ అనేది అనుమతిలేనప్పటికీ అక్కడ ఇబ్రహీంపట్నంలో మాదిరిగా రింగ్ రోడ్ వేయాల్సినటువంటి డిజైన్ ని మరీ గత ప్రభుత్వాల మరియు నాయకుల సొంత స్వలాభం కోసం అక్కడ ఫ్లైవర్ వేయటం జరిగింది. మరీ ఫ్లైవర్ అనేది వేసినప్పటికీ కేవలం రాకపోకలకు ఒకటే దారి ఏర్పాటు చేయటంతో ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని నియోజకవర్గ నాయకులు ఈమని కిషోర్ కుమార్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన పార్టీ తరుపున ఫ్లైవర్ మార్గాన్ని సందర్శించి స్పందించారు. యాణికులకు ఇబ్బందికరంగా ఉంటుందని, చూసుకున్నట్లయితే జగ్గయ్యపేట నుంచి విజయవాడ వెళ్లాలన్నా లేదా వైరా వెళ్లాలన్నా ఇదే మార్గం గుండా వెళాల్సిన పరిస్థితి అని, అదే విధంగా పెనుగంచిప్రోలు, వైరా మీదుగా వచ్చే వాహనాలు జగ్గయ్యపేట వైపుగా వెళ్లాలన్నా వాహనాలు కూడా ఇదే మార్గం గుండా వెళాల్సిన పరిస్థితి. వాహనాల్ని కూడా రోడ్ కి ఇరుప్రక్కల ఉంచడంతో మరీ ఇబ్బంది అవుతుందని ప్రజలు వాపోతున్నారు. తక్షణమే పోలీసు వారు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఈ కార్యక్రమంలో నాగ, త్రిశాంత్, ఆసిఫ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శంకర్ నారాయణ పై ధ్వజమెత్తిన కదిరి జనసేన ఇంఛార్జ్ భైరవ్ ప్రసాద్

( మొదటి పేజీ తరువాయి )

మీరు పదే పదే పవన్ కళ్యాణ్ గారిని ప్యాకేజీ తీసుకున్నారని అలాగే ఈ రాష్ట్రానికి చేసింది శూన్యం అని చెప్పి చెప్పడాన్ని ఘాటుగా విమర్శించారు. పవన్ కళ్యాణ్ గారికి ఎటువంటి అధికార పదవి లేకపోయినా తన పార్టీ కార్యకర్తల ద్వారా గత నాలుగు నెలల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని మీరు ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తూ ప్రజలకు సేవ చేసింది శూన్యం అని అన్నారు . గత నాలుగు నెలల నుంచి కరోనా తీవ్ర స్థాయిలో విజృంభిస్తుంటే జిల్లాలో ఏ రోజు కూడా మీరు ఆరోగ్య పరిస్థితులపై రివ్యూ మీటింగ్ పెట్టింది లేదని అలాగే జిల్లా వ్యాప్తంగా పర్యటించి ప్రజల కష్టసుఖాలు తెలుసుకొనలేదని చెప్పి తెలియజేశారు. మీరు గత 15 నెలల కాలం నుంచి ఈ జిల్లాకు కు ఎన్ని బీసీ కార్పొరేషన్ లోన్లు ఇప్పించారు ఎన్ని నామినేటెడ్ పదవులు బీసీలకు ఇప్పించారు ఒక శ్వేతపత్రం రిలీజ్ చేయాలని చెప్పి కదిరి జనసేన పార్టీ తరపున కోరుతున్నాం. అలాగే అమరావతి రైతులకు టిడిపి ,వైసిపి పార్టీలు రెండు ద్రోహం చేశాయని ఆరోజు మీరు అసెంబ్లీలో తీర్మానం చేసి రైతుల దగ్గర నుంచి 33 వేల ఎకరాలను సేకరించారు . ఈరోజు మీరు అమరావతి రాజధానిని తరలిస్తే ప్రభుత్వానికి ఇచ్చిన ఆ రైతులకు ఏం సమాధానం చెప్తారు? అని భైరవ ప్రసాద్ గారు ప్రశ్నించారు .

జన స్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైనవాణిని వినిపించాలనుకుంటున్నారా ? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా ? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా ? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl